ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 4-2-1973

సీరియల్ నవల :

సావిత్రి

మేడం రామసుబ్బమ్మ, ఎం.ఓ.యల్.

(గతవారం తరువాయి)

(8)

ఈ మధ్య బాస్కర్ చాలా ముభావంగా ఉంటున్నాడు. అస్తమానమూ ఏవో నవలలు అవీ చదువుకుంటూ గడిపేస్తున్నాడు. ఇంటి వ్యవహారాలు కాబట్టిలేదు లెక్కా పక్కా చూడటంలేదు ఏదో మనసాపంతో చిక్కుకున్నవాడిలా అతని ముఖం కాంతిశూన్యమై పోతోంది. ప్రతి విషయాన్నీ కఠినంగా పరిశీలించే వర్ధనమ్మ కొడుకు తత్వంలో వచ్చిన మార్పు గమనించకపోలేదు ఆ మార్పుకు కారణం ఏమై ఉంటుందో అమె చూడాలనుకుంది. అయినా దానికి సంబంధించిన చికిత్స ఏమిటో అమెకు అవగతం కాలేదు అందుచే మోహన్‌ని నలహా అడిగింది.

"మంచి కట్నం వచ్చే అమ్మాయిని చూచి పెళ్ళి చెయ్యండమ్మా! పెళ్ళి అయితే గాని పిచ్చి కుదరదని మీకూ తెలుసు బాస్కర్ తత్వం చిలిపితనమైంది. ఆగర్భ శ్రీమంతుడైనా ధనవంతులంటే ఎంచేతనో బాస్కర్‌కుగిట్టదు. కొంచెం పేదసి ఏ పేదపిల్లనో పేమిస్తే బాలా కష్టం వస్తుంది" అన్నాడు మెల్లగా మోహన్. వర్ధనమ్మ పట్టకాలవాతంమీదికి లాక్కుంటూ "బాస్కర్ మన మాట వింటాడా అబ్బాయి" అన్నది నిట్టూర్పు విడుస్తూ.

"ఎలాగో పనిచేసి చూడాలమ్మ" అని కాసేపటికి ఏదో గమనించాడో లేదో-బాస్కర్ పక్కనున్న పత్రికమ్మ ఆశా పడ్డాడమ్మా! అమె ఈ దినకర శెలవులో చెప్పకుండా పూరి కెళ్లింది కదూ! అంచేత మనవాడు వెంటేలు పడి పోయ్యాడు-అంతే" అన్నాడు హీనస్వరంలో మోహన్ అయితే అనూహించింది నిజమేనన్నమాట! తనకు తెలిసిన విషయమే అయినా మోహన్ నోట వెంట రాగానే వర్ధనమ్మ తొక్కిన తొక్కిన వాగులా ఖనకొట్టింది. "ఏమిటి? దానివలో పడి పోయ్యాడు? అవును దాన్ని వచ్చిన రోజే గమనించాను దాని వల్ల మాలిన మూగనటనలో అందరికీ వల్లోవేసుకుంటుందని ఋజువై పోయింది. అంతేదుకు! ఎంతో తెలివిగల మా కల్యాణి గూడా దాన్ని తెగమెచ్చుకుంటుంది. పైగా బాస్కర్ అదీ మాట్లాడుకునేదుకు వీలుగా దాన్ని వాని దగ్గరి రూమ్‌లో చేర్చించటం ఇంకా కుట్రలవై పోయింది దానిపని అయితే వచ్చ ఉంది చూశావ్! అది గట్టి పిడుగు దాన్ని ఇది వల్లవేసుకోలేక పోయింది పద్మనాభ అన్నది "సావిత్రి ఎంగా ఉందనే కాని లోపలంతా వట్టిదిః నంగనాచిః" అని అని రెండు ఋజాల కథ మూసి ఏదో నిశ్చయానికి వచ్చినట్టు వర్ధనమ్మ మోహన్‌ను చూచి "సావిత్రిని ఇక్కడ నుంచి వెళగొట్టైనా!" అన్నది. మోహనీచెయ్యి అదంగా వూపుతూ "అలా మనంచేశామని తెలిస్తే బాస్కర్‌కు మనమీద కోపం వస్తుందమ్మా! పలితంగా అతడు సావిత్రికి మరీ దగ్గరయ్యే ప్రమాదం ఉన్నది ఇంతేందుకూ! ఆమెను ఈ పూరి నుంచి బదిలీ చెయిస్తే సరిపోతుంది. అలా పరిపతు చెయ్యిస్తే మన చేతులో మనిషి త్వరలో నేను ఆ పని చేయిస్తాను ఇలా వారు గుస గుసలు పోతూండగానే సావిత్రి లోపలికి ప్రవేశించి మెట్లెక్కుతోంది వర్ధనమ్మ కనిగా సావిత్రిని పనుక బటుగా ఒరచూపు చూచింది అ ప్రయత్నంగానే అమె ముక్కుమీద వేలేసుకుంది సావిత్రి వెంట పద్మగూడా మెట్లెక్కుతూ ఉండటం ఆమెకంట బడింది ఇప్పుడెవర్తో నా వర్ధనమ్మ ముఖంచూసే జడుసుకోగలరు.

* * *

(9)

సావిత్రి వచ్చి ఒక్క నెల అయింది. ఏ కారణంచేత నెతే నేమిః ఆ నెలలో జీతాలు రాలేదు. జిల్లా పరిషత్తు చెక్కు పంపింది కాని బ్యాంకుకు క్రెడిట్ స్లిప్ రాకపోవటం వలన చెక్కు క్యాష్ కాలేదు ఇదిగో అదిగో అంటుండగానే నెల దాటి ఇరవై రోజులే పోయింది. తలిగా సావిత్రి రెండు వారాలు వచ్చాయి ఒకటి తల్లి రాసింది ఏలగా ఉంటే ఒక్క వంద వెంటనే పంప ఎలసిందని ఆనందంగా అందులో అడిగింది రాధమ్మ! ఏలగా అనుకుంటూ ఉండగానే సూర్యం వద్దనుంచి మరో ఉత్తరం వచ్చి పడింది సూర్యం బి.ఏ పరీక్షకు ఫీజు పట్టాట ఒ డెబ్బై అయిదు అర్జంటుగా పంపితే వచ్చే నెలలో సర్దుతానని దీనంగా అర్థిస్తూ వాసాడు. ముందట ఉత్తరం కంటే రెండోది బలవత్తరమైంది సావిత్రి కాలేజి చదువు నెగించింది అంటే అది రమణమ్మా సూర్యంల పొదార్యం త్యాగం ఫలితంగానే నెరవేరింది తన చదువుకు వాళ్ళు తమ రక్తం ధారపోసి ఆర్థికంగా చిక్కిపోయ్యారు ఇప్పుడు తాను పదారవ్వ సంపాదిస్తోంది అన్నయ్య సూర్యానికి పరీక్ష ఫీజుకైనా అను పంపలేక పోయింది అంటే అంతకన్నా కృతఘ్నత ఇంకే ముంటుందిః

సావిత్రి పాలలో జారిపడిన బల్లిలా అ దాతంతా కొట్టుకు లాడింది ఎలాగో డబ్బు సంపాదించి వెంటనే సూర్యానికి పంపాలి

ఎలాగా అని తగ ఆలోచించింది మూడ బోతే తనచుటూ ఉన్నవాళ్ళు ఆపులనబడే వాళ్ళు ధనవంతులే కాని తాను వారినిఎలా అడిగాలి తనకేమీ ధర్మం అక్కర లేదు జీతం రాగానే 'ఇంపన్'గా వారి డబ్బు వారికిచ్చివేసుంది అయినా అది ఉనకు పెద నిమస్యగా ఎదురైంది

ఏర్పాడు ఉదయం స్కూల్లో కామేశ్వరి చూడాయగా కదిలించింది కామేశ్వరి యిచ్చిన సమాధానం అమె ను నిరాశపరచింది "ఈ వూళ్ళో డబ్బు ఇచ్చేవాళ్ళులేరు ఆఖరికి జీతం రాని యిసామన్నా టీచర్లను నమ్మరు ఇంతకుముందు ఎవరో టీచర్ని మోసంచేసి డబ్బుగుంజుకొని టాన్సవరే అయినప్పుడు చెప్పకుండా వెళ్ళిపోయ్యారు అళ్ళి మూలంగా ఉపాధ్యాయులందరికీ పరువు పడిపోయింది" అదీ కామేశ్వరీ చెపిన వ్యాఖ్యానం

నాయంకాలం చివరి పీరియడ్ సావిత్రికి ఖాళీగా ఉండటంచేత నరాసరి 'వుమన్స్ కాలేజికి' వెళ్ళింది. పద్మ అప్పుడే లైబరీకి వెళ్ళిందని తలసుకుని తనూ అక్కడికి వెళ్ళింది పద్మ వునకాల 'రాక్' వద్ద బిల బడి వుంది సావిత్రిచూచి "ఓ, మీరా! రండి" అని చిరునవ్వులు చిందించింది సావిత్రి ధైర్యంచేసి "మీతో కొంచెం పని వుంది. కాస్త ఇవతలకు వస్తారా" అన్నది పద్మ సావిత్రి బుజంమీద చెయ్యివేసి "ఏమిటి చెప్పండి మీకేం కావాలి!" అన్నది సావిత్రికి ఆశాకిరణం మెరిసినట్లయింది "వంద రూపాయలు అర్జంటుగా కావాలి మీదగ్గర ఉంటే ఇవ్వండి. జీతం రాగానే ఇచ్చేసాను"

"సారీ! నాదగ్గర ఏసుంటం ఏమీలేదు అన్నను అడగితే వివరాలు చెప్పమని పేచీ పెడతాడు అమెకు సమాధానం చెప్పలేకు" లిప్‌స్టిక్ పాడవకుండా పెదవులు కదలీ కదలకుండా అనేసింది పద్మ

సావిత్రికి నెత్తిన పిడుగుపడినట్లయింది ప్రపంచమే శూన్యంగా తోచింది ఇక అక్కడ నిలవలేకపోయింది పద్మ ఏదో మాట్లాడుతున్నా వినిపించుకోకుండా చరచరా వెళ్ళిపోయింది రోడుమీదకు వచ్చేవరకు ఆమె కాళ్ళలో ఎక్కడలేని జవసత్వాలు పొంగివచ్చయ్యాయి అంతలోనే కాళ్ళు చప్పుబడి పోయినవి

రోడుగవెపునపోతున్న రిక్షాను రమ్మని సంజ్ఞచేసింది రిక్షావాలా గిరున ఒక రౌండు కొట్టి ఆమెముందు బండి నిలిపి కిందకుదిగి రెండుచేతులతో "నమస్కారమమ్మా" అన్నాడు వినయంగా రిక్షావాళ్ళు ఇలా దండంపెట్టటం ఆమె చూడలేదు వింతగాతోచి వాని మఖం పరిశీలించింది "ఏం తల్లీ! అలా చూసుతారు! నేను రామంను గురువద్దలేదా? అరోజు మీరు నాకు ఇరవై రూపాయలు ఇచ్చి మా అమ్మను బతికించారు కదామ్మా!" అన్నాడు "ఓ, నువ్వా రామం! మీ అమ్మ బాగుందా? మరి తే నువ్వు రిక్షానికిఎవ్వరు చేరావు?" అని ఆప్యాయంగా పలకరించింది సావిత్రి ఇంతదాకా ఆమె పొందిన మనోవేదన ఈ క్షణంలో ఎక్కడికో ఎగిరిపోయింది

"కూర్చోండమ్మగారూ! అంతా చెపతాగాని" అని వాడు బండిలో దుమ్ము తన టవలితో కొట్టి 'సీటు' సరిచేశాడు సావిత్రి తలిగ్గా ఎక్కి కూర్చున్నది— "అమ్మగారూ! మీరార్జాలు నాకు ఇరవై రూపాయలు ఇచ్చారు గదండి అ మర్నాడే మోహన్ బాబు నన్ను పనిలోంచి వెళ్ళగొట్టాడండి పని అడ్డెరాకా తొక్కుతూ గడుపుకుంటున్నాను అయినా వాడెట్టేది ఎంతండి! రోజంతా టాకరిచేసే ఒక్క రూపాయ! ఇప్పుడు చూశారూ రోజూ నాలుగు రూపాయలు సంపాదిస్తాను! మీ దయవల మా అమ్మ బతికింది నాకింత ఉడకపెట్టి పెడుతుంది ఇప్పుడు సుఖంగానే ఉండండి అమ్మగారూ! మీరు నాకోసాయంచెయ్యాలి" అన్నాడు రామం

"ఏమిటయ్యా అది!" అన్నదామె కాస్త అనుమానంగా

"మీరు మాగడిసెకు రావాలండి మళ్ళీ మిమ్మల్ని ఏ యిండివద్ద కదలకుండా దిగ విడుస్తాను"

"ఎందుకు రామం! లేనిపోని శ్రమ నీకు"

"అలా అనకండి మీరు దేవతలాంటి వారు మీరు మా గడవలో అడుగుపెడితేనే బాగుంది" అంటున్నాడు రామం పొగిడి పోతూ

సావిత్రి మౌనం వహించింది కొద్ది నిమిషాల్లో రిక్షా మురుగు కాల్వదాటింది ఆ పెపున ఆస్తి, తాటాకు గుడిసెలు! ఒక దాన్ని ఒకటి [illegible] కుని ఉన్నాయి పతి గుడిసెలో గుంపెడు పిలలు- నగ్నపుంగంబదులు! ఇరుకు సందులు పేరుకు పోయిన మురికి నీరు కుక్కల గుంపులు- సందుల మందులు! ఎలుకలు దోమలు- బాములు- ఓరాము! నాసికా పుటాల్ని బద్దలుచేసే దుర్గంధం! కొరివి నరకం! భూదేవి శరీరం మీద లేచిన గజకురుపులా ఉన్న ఆ ప్రదేశంలో మానవులు లేలా బతుకుతున్నారో ఎలా పెరుగుతున్నారో ఎలా జీవిస్తున్నారో ఏ శాస్త్రకారుడూ చెప్పలేడు మానవ రూపంలో ఉన్న కిమ కిటకాలాగా కరచరణాలా ధరించిన దారిద్ర్యం లాగా చర్మాలు తొడుక్కున్న ప్రేతలా వారు తిరుగుతున్నారు - తిరుగుతున్నారు ఉంటున్నారు! అలాంటి నికృష్ట ప్రదేశంలో ఒక పాట రిక్షా ఆగింది సావిత్రి దిగింది అమె ఆ గుడిసెల మధ్య ఆరా జువ్వలా వెలిగింది గోచి పాతకెనా నోచుకొని ఓ ఇరవై పంది పిల్లలు బిల బిల మంటూ ఆమెను చుట్టుకున్నారు. సావిత్రి కనుగొలకులో రండు కెంపుల్లాంటి కన్నీటి బిందువులు నలిచాల "అయ్యా! మహాత్ముడు కలడు గన్న భారతదేశం ఇదా! ఇదేనా రామరాజ్యం!" అని ఆమె అంతరాత్మ ఘోషిస్తోంది

రామం నడుం వంచి గుడిసెలో దూరి వింటనే తల్లితోనేదో పత్యక్ష మయ్యాడు ఆ మునలమ్మ వణికే చేతులతో సావిత్రికి నమస్కరించింది ఏదో అనబోయింది కాని నోటమాట రాలేదు రామం ఉప్పొంగే సంతోషంతో "ఇదే నమ్మా! మా అమ్మ! మీ దలవల్ల బతికింది ఇక చూచుకోండి రాళ్ళతో కొట్టినా పాపడు" అని పక్కన నవ్వాడు.

"అమ్మా! మేం పేదోళ్లం ఇంట్లో [illegible]

(గతవారం తరువాయి)

అటు దారిలేదా!?

మనుషుల్లే కాదుకాలాన్ని కూడా మోసుకెళుతున్నాం అన్నట్లు బస్సులు. రకరకాల నెంబరు ప్లేట్లను నొసటుకు. వీపుకు అంటించుకుని వెళుతున్నాయి అటూ ఇటూ-

యూనివర్సిటీ కాంపస్ చెట్లనీడల్లో చల్లగాలిని తింటున్నారు యువతులు, యువకులు-

పొవెనరూ రిడర్లూ ట్యూటీ ముగించుకున్న తక్షణమే వాళ్ళకార్లు విశ్రాంతి ముగించుకున్నాయి లేడీస్ సర్వీస్ కాంటినులో ఖాళీ వుండదివెలేదు. విద్యార్థిలోకపు పూకదిందుడు పుపన్నాసాలు, చర్చలు, అయిపోవడం లేదు ఇలాఅయితే ఈ యువలోకం ఎలా-. అని ఆందోళన పడుతున్నట్లుగా కాంటీన్ గోడ గడియారం నాలుగు సారు గుండె కొడుకుంది

కమ్మెపెట్టిన కోడిపిల్లల్ని విడిచేసే రిక్కలు కొట్టుకుంటూ పరుగెతినట్లు- విద్యార్థులు-

బస్ స్టాప్ నిండిపోయింది-

హేమ. అర్చా కాలేజీనుండి వచ్చి నిలబడి చాలాసేపయింది ఎదురుగా సెన్స్ కాలేజీవైపు ఆమె చూపు- ఆతని కోసం! అతనిపేరు?- తలిదు ఏం చేస్తారుః- తెలిదు కాని అతన్ని చూడాలి రోజూ వుదయం తనికన్న ముందే వస్తారు. కాని సాయంత్రం కలిసి వస్తరిసిక్స్ బస్‌లో వెళ్ళడం జరుగుతుంటుంది ఇంతకుముందు బస్సు వస్తే అతను రాలేదని వెళ్ళలేదు స్నేహితురాండ్రెవరో సాకులెప్పి పంపించేసింది

ఇంకా ఎప్పుడోసారోః-మాటాడతాడో- ఏమిటో అతనేది మాట్లాడకున్నా రోజూ మాటాడుతున్నట్టే అనిపిస్తోంది

"జార్జిరెడ్డికేసు కోర్టేజారటః"

"మంచిపని చేశారు-"

"ఏం అలా అంటావ్? చెవులు తప్పకోరుకు కళ్ళులేవ్..."

పీటూ దేళ్ళు తమ్మారు ఓ అరి బాత్ కరోనా జాకె..."

"చదళ్ళ ముదు ఇళ్ళాతీ జా"

"ఇక్కడ తార్రోనాకదగ్గర కొటాటయిం దటజ్ జ్రర్వర్వ కొట్టన్నర్లట"

"అయితే యియ్యాల మన ఒనిథర్రిసిక్స్ బస్సులు బందా?...

వినాలని వినకున్నా తోటి విద్యార్థుల మాటలు హేమ చెవిలో పడుతున్నాయి వాటితో అవసరం లేదన్నట్లుగా సాపుకు కొంత ఎత్తుగా వచ్చి నిలబడింది చాలా మందికు రాళ్ళ చూపులు సాగివచ్చాయి ఆమెఎంతు- ఆమెకూ తలుసు

సినిమాథరపీద మంచి అభిప్రాయం వుంటి న్యూస్‌రీల్ ఎడ్వర్టయిజ్‌మెంట్స్ తొందిరిగా ఎప్పుడయిపోతాయా అనే ఉత్కంఠ వున్నట్లు- పక్కవాళ్ళమాటలు, చేష్టలు అసహ్యం వేసున్నాయి హేమకు. అతనికింత ఆలస్యమెందు కయిందివాళ... ఇంటిదగ్గర అమ్మ ఎదరచూసుండొచ్చు

తన కాధారమయినది ఒక్కటే-అమ్మః ఆవిడకితన్ని చూపి ఒప్పించి పెళ్ళిచేసుకుంటే జీవితంలో ఓ చిక్కు ప్రశ్నకు జవాబు దొరుకుతుంది- అబ్బా అంత సులభమా పెళ్ళి??- వరదక్షిణ ఎక్కడచూసినా వేలల్లో వుంది తను చెలితే అతడికులం పట్టించుకోడు అమ్మ- మరి అతదడిగినంత యివ్వగలదా?

అతడి చూపులోనంస్కారంవుందివుంటే కట్నాలేవీ తీసుకోనంత సంస్కారముః సహృదయమూనాః- ఏమోఈఅడు నిక

—దేవరాజు మహారాజు

—బి. విద్యాసాగర్ రావు

కాలంలో వదాలకు అర్థాలుమారుతున్నాయ్ సంస్కారం అంటే ఏమిటి?

ప్చ్-ఇవన్నీ వచ్చి ఆలోచనలు, అయ్యేవా పాడా మనసు పాడుచేసుకోవడం తప్పేసే మరేం లేదు

దూరంలో అతను కనిపించేడు

సుగంధం గుండెలోకి జారినట్లు సన్నని బాణలు మీదపడుతూవుంటే, వళ్ళు పులకరించి పోయినట్లు అనిపించింది కర్చీఫుతో మొహం తుడుచుకుంది చిన్నగా -తెల్లపాంటూ గళ్ళబొక్కవచ్చి, కొంత దూరంలో ఆగింది సుతి సుతారంగా రాయిని తొలిచి శిల్పాన్ని చేసినట్లుః అతని చూపు మనసును తొలిచి తనలో ప్రేమమట రూపానిస్తుంది ...ఎన్నిరోజులిలా హింసిస్తాడుః ఒక్కసారి గుండెమీద వాలాలని- కోర్కె అతను దరికి తీసుకోకుంటే- ఈ నడుం

అని చూపులో ఆరాధన-

"ఏమంది మిమ్మల్ని"

ఉలిక్కి పడింది హేమ అతను మాట్లాడుతాడు కూడానా? ఏంత మధురమైన కంఠస్వరం...

"అలా తెలమెహంపేసి చూసారేం నా మొహం చూసి ఉడుసుకుంటుందా రేదమి?" అతను

"లేదండి-అలే"

"గాబరాపడకండి మిమ్మల్ని విసిగించను ఈ పుస్తకం చదువు కోండంతే"- ఓ కవితచ్చి మళ్ళీ కొంత దూరంలో నిలబడాడతను ఓసారి బస్సుకోసం. మరో సారి హేమ పొడుగాటి జడవైపు చూసూ దేవుడెక్కడోవున్నాడంటే నమ్మడు-హేమ అందంలో వున్నాడంటే. రబే. అని తలవూప గలడు

సామాన్యంగా పుస్తకాలిస్తే అమ్మాయిలు బుగ్గలెర్రగా చేసుకుని, బంగారు మూతులు పెట్టి వచ్చిరాని యింగ్లీషులో తిట్టి తిడతారు. అలాచేయలేదు హేమ, చదామన్న కొంటి కోర్కె కూడా కలగలేదు ఆ క్షణం

రేకులన్నీ విచ్చుకుని, సుమాననల్ని వెదజల్లే కలువలా-

సుతారంగా మడతలన్నీ విప్పితే, అక్షరాల ముత్యాలు.

"మీకు-

రోజూ మీదు పొదరంగా చూసూ విసిరేస్తున్న నిశ్శబ్దంతోనే నా హృదయంలో ప్రేమను పెంచుకున్నాను మీ అందంపట్ల ఆరాధనను. గౌరవాన్ని పెంపొందించుకున్నాను

'నిజమైన ప్రేమ జనించేది

వైరి శేకల శబం నుంచికాదు-

నిశ్శబ్దం గర్భంలోంచి-అన్న కవి మాటల్లోని సత్యం గోచరిస్తోంది ఎన్నోసార్లు మనిగింది నిజమేః-మిమ్మల్ని చూసూ. అలాగే యగాలెనా గడవగలనేమో- కాని జీవితం క్షణపరం చేసుకుంటే భయమేసుంది - నా భార్యగా మిమ్మల్ని వూహించుకుంటే మీ కన్యాయం చేస్తున్నానేమో నసివిసోంది వచ్చే జన్మలోనైనా మీ పక్కన నిలబడ గలిగేంతటి అర్హత నిమ్మని దేవుణ్ణి ప్రార్థిస్తాను ఇప్పటినుండి నా చూపు మీకు తాకకుండా తిరుగుతాను-

-మీ ఆరాధకుడు"

పుస్తకం పూర్తవగానే తన గుండెను, మీదదను పడిపెట్టినట్లనిపించింది హేమకు వ్రక్కకు చూసింది-అతడు లేదుః

కదులుతున్న త్రీ నెంబరు బస్సును పరిగెత్తి అందుకున్నాడు అంతసేపటి నుండి అతనికోసం చూస్తే అతనలా చేసాడా?-బస్సు రూటే కూడా మార్చాడు. అతన్ని గూర్చి అతను తెప్పుకున్నట్లు తనను గురించి అతని ఇలా తలియకపోవడం

అందరూ తనను చూసి నవ్వుతున్నట్లు -తన బతుకు నవ్వులపాలయినట్లు- అనుకుంటూ హేమకు

యూనివర్సిటీ కొరం యింకా ఎత్తు పెరిగి ఆకాశంలోకి చొచ్చుకుని పోయినట్లు -పెనకటనకగా-కళ్ళకు

అంతగా తన మనసెందుకు గందరగోళం ఎలా అయిందోః- గడియారం చూసుకుంది.

ఆగిపోయ్యిపుందిః-జీవితం ఆగిపోయినంత భయం పట్టుకుంది

గమ్యానికి. ఈ రూట్ చుట్టినా- తొందరగా మరో త్రీ నెంబరు బస్సు వస్తే ఎంత బాగుంటుందు?

(అయిపోయింది)

శాసనసభ్యుని విధులు సంఘం గుర్తించవలసిన ఆవశ్యకత

శాసన సభలు లేదా పార్లమెంటు ఏనిని ప్రజా ప్రతినిధుల సభలు అనికూడా అంటారు వీటిలో ప్రజలు ఎన్నుకొనిన ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు రాజ్యాంగ అంశాలు, కార్య విధానాంశాలు మొదలైనవాటిని నిర్వహించటం పార్లమెంటు విధులలో విధానమైనవి

శాసన సభ్యులు సమస్యలను పరిశీలించి తీరునుబట్టి వారి ధృక్పథాన్ని బట్టి వారి ఆశయాలనుబట్టి శాసనసభలు ఏ విధంగా తమ విధుల్ని నిర్వహిస్తున్నదీ, తెలిసికోటానికి వీలుంటుంది అందువేతనే పార్లమెంట్లు కొన్ని దేశాలలో శక్తివంతంగాను సమర్థవంతంగాను పనిచేస్తున్నాయి శాసన సభ్యుడు నిర్వహించాల్సిన విధులు తన నియోజకవర్గం యందలి ప్రజలు, తాను విధేయుడైయున్న రాజకీయపక్షం, తానున్న దేశపు పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి రాజకీయ, పాలనా రంగాలో సిద్ధహస్తుడైన శాసనసభ్యుడుగా రూపొందదలచిన శాసనసభ్యుడు వ్యక్తిత్వాన్ని, అనర్గళమైన ఉపన్యాస చాతుర్యాన్ని, రాజకీయ చాతుర్యాన్ని సామర్థ్యాన్ని, నిజాయితీని, సేవానిరతిని, యితరుల సహకారాన్ని చేసికొనేశక్తిని ఉన్నతస్థాయి సంస్కారాన్ని, శీలాన్ని, పరిజ్ఞానాన్ని, దూరదృష్టిని, సహృదయతను, సానుభూతిని నూతన విషయాలను తెలిసికొనవలెనను ఆకాంక్షను కల్గియుండి శ్రమించి పనిచేసి, తనకు తానుగా నిర్ణయానికి రాగల శక్తిని కలిగి యుండాలి

(అ) నియోజకవరానికి సేవచేయుట

శాసనసభ్యుడు (i) తన దేశానికి (ii) తన రాజకీయ పక్షానికి (iii) తన నియోజకవర్గపు ప్రజలకు సేవచేసి తన అపార విధుల మ నిర్వహించుకోవాలి. తాను పాతినిధ్యం వహించిన నియోజకవర్గం యెడల తాను నిర్వహించాల్సిన కర్తవ్యాలు చాల ప్రధానమైనవి ప్రజల యొక్క ప్రధానావసరాలను గురించి ఆలోచించుట అతని విధి ప్రభుత్వంవారికి అన్ని విధాల తోడ్పడి వారవసరాల్ని తీర్చేటట్టు చూచేందుకు శాసన సభ్యుడు అన్నివర్గాల్ని తీసుకోవాలి. శాసనసభ్యుడు ఒక నియోజకవర్గంనుండి ఎన్నికైనప్పుడు తాను ఒక ప్రత్యేక రాజకీయపార్టీకి చెందిన వాడని ఎన్నికలలో తనను బలపరచిన వారికే తాను సేవచేయాలని భావించక మొత్తం నియోజకవర్గానికి సేవ చేయాలి ఎందుచేతనంటే ఆయన ఆ నియోజకవర్గప్రజాన్ని తన మార్గంలో నడిపేటట్టు చేసుకుంటాడు కనుక రాజకీయ పత్యేకించుట లేకుండ, కష్టపడి పనిచేసే ప్రతి శాసనసభ్యుడు ఎన్నికలలో తనను బలపర్చని ప్రజలనుండికూడా అభిమానాన్ని చూరగొనకల్గుతాడు ఎన్నికలలో అట్టి ప్రజల మద్దతునుకూడ సంపాదించుకోగల్గుతాడు తద్వారా వచ్చే ఎన్నికల్లో శాసనసభ్యుడు పజాదరణతో మరల మరల ఎన్నుకోబడతాడు

సాధారణంగా శాసనసభ్యులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్ని కలసి వారి అమూల్యమైన ఓట్లను అర్థిస్తారనే అభిప్రాయాన్ని ప్రజల మనస్సునుండి దూరం చేయాలి శాసనసభ్యులు ప్రజల్ని తరచుగా నియోజకవర్గంలో కలసి వారి అవసరాలను తెల్సుకోటం శాసన సభలో తాను చేసిన పనులను గురించి వారికి వివరిస్తూ ప్రజావసరాలను తీర్చటానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తీర్చడ్డి రంగారెడ్డి

శాసనసభాపతి

వివరించటం ప్రజావసరాలను తీర్చటానికి ప్రభుత్వం చేపట్టి కార్యక్రమాల్ని తెలిసికొన్నదీ వారికి తెలియజేసి వారికి ముందు. ఏ మి చేయవలసి. దీ వారి సూచనలను తీసుకోవాలి నియోజకవర్గంలో శాసనసభ్యుడు అనవరతం పర్యటించి. బహిరంగ సమావేశాలు జరిపి ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంచుకోవాలి తన రాజకీయ పక్ష కార్యకర్తలద్వారా సమావేశానికి ఆహ్వానించిగా ప్రజలకు తెలియ జేయాలి

ప్రభుత్వం స్థానిక సంస్థలు చేపట్టి నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలో పాల్గొన వలసిందిగా తన నియోజకవర్గపు ప్రజలను శాసనసభ్యుడు పోత్సహించాలి రాజకీయ ఆరక రంగాలో జాతిని సువటి పట్టబేసే స్వయం సహాయాన్ని గురించి ప్రజలకు అతడు బోధించాలి

(ఆ) రాజకీయపక్షంపెడతనకర్తవ్యం

శాసనసభ్యునకు నియోజకవర్గంతర్వాత అంత ప్రధానమైంది తన రాజకీయపక్షం దానిని బలపర్చి సమర్థవంతంగా రూపొందించడానికి అతడు కృషి చేయాలి శాసన సభ్యుడు ఇటు రాజకీయ పక్షానికి అటు ప్రజలకు మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తాడు ప్రజాశ్రేయస్సు దృష్ట్యా కొన్ని ప్రజాసమస్యల్ని తీర్చటానికి రాజకీయ పక్షానికి తన మార్గంలో నడిపేటట్టు తేనుకోవాలి యిదితనకేకాకుండ తన రాజకీయ పక్షానికికూడా లాభదాయకమైన విషయం సభ్యుడు ఏ సమాచారాన్నయినా రాజకీయ పక్ష సమావేశంలో పెట్టి చర్చించి దానిపై ఒక నిర్ణయాన్ని తీసికోటానికి అతనికి అవకాశం ఉంది ఆ రాజకీయపక్షం ఒక నిర్ణయాన్ని తీసికొన్నప్పుడు ఆ నిర్ణయం తన అభిప్రాయానికి విరుద్ధంగా ఉన్నప్పటికి ఆ నిర్ణయానికి అతడు కట్టుబడి ఉండాలి ఆ నిర్ణయాన్ని ప్రచారంచేసి ప్రజలకు బోధించాలి అవిధంగా సభ్యుడు తన రాజకీయ పక్షానికి విధేయుడుగా ఉండాలి

శాసన సభ్యుడు తనంతగా రాజకీయ పక్షాల్ని మారే విధానాన్ని నిరసించి తన రాజకీయ పక్షాన్ని శక్తివంతంగా రూపొందించాలి రాజకీయపార్టీల వీరాయింపులు జరుగుతూంటే ఆ రాజకీయపక్షం తన శక్తి సామర్థ్యాల్ని కోల్పోయి సమాజానికి సముచిత రీతిని సేవచేసే స్థితిలో ఉండదు వార్డు వీరాయింపులు జరిగే సమాజంలో ఉగిన నాయకత్వం లభించదు నాయకత్వం లేకుండ ప్రజాస్వామ్యం మందిరుగు చేయలేదు అందుచేతనే "ప్రజాస్వామ్యం కేవల విజ్ఞానాన్నే కాక అది వ్యక్తి గౌరవంచే ఉన్నత స్థాయికి తీసుకురాబడి దయాదాక్షిణ్యాలచే ప్రజాక్షేమ చేయబడి సమాజము నెక్క విధి నిర్వహణాభావంతో ఉత్తేజితమైన విజ్ఞానాన్ని ప్రజాస్వామ్యం కోరుతుంది" అని వికాట్ ఫ్రెస్ వివరించాడు

(ఇ) శాసన సభలో శాసన సభ్యుని కర్తవ్యం;

శాసనసభ్యుడు శాసనమండలిలో నిర్వహించే పాత్ర చాల ఉత్తమమైనది ప్రధానమనది సమర్థుడైన శాసనసభ్యుడు ఒక మంచి వక్త. అతను చేసిన విద్యాభ్యాసం కూడ తనను ఈరంగంలో తీర్చిదిద్దటానికి ఉపకరిస్తుంది సభలో జరిగే కార్యక్రమాల విషయంలో అవలంబించే కార్య విధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిని గురించి అతనికి బాగా తెలిసి ఉండాలి రాజ్యాంగాన్ని అదిదిన దినం పొందుతున్న మార్పుల్ని అధ్యయనం చేయని సభ్యుడు సమర్థుడైన శాసనసభ్యుడుగా రూపొందలేడు. తాను చేసేవాదనలు నిశితంగా ఉండాలి తాను సభలో వివరించ దలచిన గణాంక వివరాలు సమర్థవంతంగా ఆంధ్ర

(మిగతా 6వ పేజీలో)

(బేక్) ఇండియా లిమిటెడ్

(కంపెనీస్ టి వి ఎస్ గ్రూపు సభ్యులు)

గిర్లింగ్ (బేక్) ఉత్పత్తిదార్లు, పడి. మద్రాస్-50.

తమ టూల్‌రూమ్‌కు దిగువతల్పినటి నిపుణులైన పనివారలు కావలెను

1. టర్నర్లు
మిలరు
జిగ్ మరియు టూల్ ఫిట్టర్లు
ప్రెస్ టూల్ ఫిట్టర్లు
కట్టర్ గ్రైండర్స్ మరియు సర్ఫేస్ గ్రైండర్లు
2. జిగ్ బోరర్

యోగ్యతలు:

III వ ఫారము సంబంధించిన పోటీలలో ఐటి ఐతో అదునాతన టూల్‌రూమ్‌లో 3 నుండి 5 సంవత్సరాల వరకు అనుభవము

III ఫారమువిద్యార్థులింగ్‌లో ఐటిఐ ట్రేడ్ 5 నుండి 7 సంవత్సరముల అనుభవములో కనీసం ఒక సంవత్సరముఅదునాతన టూల్‌రూమ్‌లో జిగ్‌బోరింగ్ నిర్వహణలోఅనుభవము

పై ఉద్యోగాలకు అభ్యర్థులు ఇ గ్రీమ మరియు మెటికి పద్ధతులు కొలతలు ముఖ్యంగా తలిసి ఉండాలి మరియు వెర్నియర్ మైక్రోమీటర్, సెన్‌బార్ వగైరా పరికరములను ఉపయోగించ గల్గాలి మరియు టూలింగ్ నుండి స్వంతగా పనిచేయగల్గి వుండాలి

టూల్‌రూమ్ అనుభవంలేని వ్యక్తులు దరఖాస్తు చేయనవసరం లేదు.

పూర్తి వివరములు వయస్సు, యోగ్యతలు, అనుభవము (పని స్వభావాల్ని వివరిస్తూ, రాసి చేసినట్టి జీతం, మరియు కావలసిన జీతం వగైరాలతో ఈ పత్రికన ప్రచురించిన 15 రోజులలోగా పర్సనల్ మేనేజరుగారికి దరఖాస్తు చేయవలెను

పేడతల రంగారెడ్డి

శాసనసభాపతి

ఉండదిక దోమ కాటు
కాదిక నిద్రకు లోటు

టార్టాయిస్ బ్రాండ్
దోమల విరోధి పొగ చుట్ట (MOSQUITO COIL)
దోమలను పారదోలి—
మీ నిద్రకు భంగం కానీయదు.

* ఒక్క చుట్ట 8 గంటలు పొగ రాజుతుంది —దోమలను పూర్తిగ దూరం చేస్తుంది
* మిమ్ములను, మీ కుటుంబాన్ని మలేరియా, పిలేరియా వంటి జబ్బులనుండి కాపాడుతుంది
* మనుష్యులకు హాని లేని పైరె